విశాఖపట్నం
వార్త



మంగళవారం 2, డిసెంబరు 2008 12 పేజీలు

# ఎయిడ్స్ నిర్మూలనే ధ్యేయం

రోలుగుంట సమిధ స్వచ్ఛంద సేవాసం స్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎయిడ్స్‌డే సందర్భంగా సంస్థ కార్యదర్శి డి.వీరభద్ర రావు మాట్లాడుతూ సరైన ఆరోగ్యసూ త్రాలు పాటించకపోవడం వలనే హెచ్ఐ వి/ఎయిడ్స్ గ్రామీణ ప్రాంతాలకు విస్తరి స్తున్నాయని ఇందుకోసం ప్రజలంతా ఎయిడ్స్ పట్ల అవగాహన పెంపొందించుకో వాలన్నారు. ఆర్‌టిసి విజ్ఞానపబ్లిక్ స్కూలు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.

సూర్య
విశాఖ జిల్లా
2 డిసెంబర్ 2008 మంగళవారం పేజీలు 12

## రోలుగుంటలో...

సమిద స్వచ్ఛంధసేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ నేడు గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించిందని, ఆరోగ్య సూత్రాలు పాటించకపోవటం వలన ఈ వ్యాది బారినపడి ఎక్కువగా మరణాలు సంభవిస్తున్నాయ న్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది నాయుడు, కూ మారి,వసంత, రాజు, విజ్ఞాన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
నర్సీపట్నం జోన్
ఆదివారం 5 2-12-2007




## రోలుగుంటలో...

మండలంలోని అడ్డసారం, కొంతలం, పెదపేట, చటర్జీపురం గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించి ఎయిడ్స్‌పై చైతన్యం కలిగిస్తూ ర్యాలీలు నిర్వహించినట్టు సంఘమిత్ర డెవలప్‌మెంట్ అసోసియేషన్ కార్యదర్శి డి.వీరభద్రరావు తెలిపారు. కొయ్యూరు మండలం డౌనూరు గ్రామంలో పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ పి.నళినీ ప్రసాద్, ఎపిఎంఓ ఎ.రామచంద్రరావు,

సంచలన వార్తా పత్రిక
లీడర్
సంపుటి:9 సంచిక:123విశాఖపట్నం డిశంబర్ 2 ఆదివారం2007

# ఎయిడ్స్‌పై యువత అవగాహన పెంచుకోవాలి

నర్సీపట్నం రూరల్, డిసెంబర్ 1 (న్యూస్‌లీడర్): మండలంలోని 'సమిద' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంలో భాగంగా అడ్డసారం, కొంతలం, పెదపేట, చటర్జీపురం గ్రామాలలో అవగాహన సదస్సు నిర్వహించి అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమానికి సమిద కార్యదర్శి డి.వీరభద్రరావు పాల్గొని ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. అదేవిధంగా తేనిపాని అను మానాలతో జీవితాలు నాసనం చేసుకోరాదని, ముఖ్యంగా యువత ఈకార్యక్రమంపై పూర్తి సమచారం తెలుసుకోవాలని అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో క్లింటన్ ఫౌండేషన్ అమెరికా వారి సహాయంతో పి.సి.ఐ ఇండియా వారి సహకారంతో రెండు సంవత్సరాల నుండి 15సంవత్సరాల మద్య వయస్సు కలిగిన హెచ్.ఐ.వి పాజిటవ్ పిల్లలకు ఎ.ఆర్.టి సెంటరు ద్వారా మందులు ఇప్పించుట జరుగుతుందని, మరియు పిల్లలకు పౌష్టికాహారం సరఫరా జరుగుతుందని వివరించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ జి.నగేష్, ఒ.ఆర్.డబ్ల్యు [illegible] పాల్గొన్నారు.



విశాఖపట్నం

ప్రజాశక్తి

ఆదివారం 2-12-2007

8 పేజీలు


## ఎయిడ్స్‌పై పలు గ్రామాల్లో అవగాహనా సదస్సులు

(ప్రజాశక్తి విలేకరి-రోలుగుంట)

ప్రపంచ ఎయిడ్ దినోత్సవం సందర్భంగా సమిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని పలు గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు మాట్లాడుతూ యువత ఎయిడ్స్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. లేనిపోని అనుమానాలతో జీవితాలు పాడు చేసుకోరాదన్నారు. సంస్థ ఆధ్వర్యంలో క్లింటన్ ఫౌండేషన్ అమెరికా వారి సహాయంతో పిసిబి ఇండియా వారి సహకారంతో రెండు సంవత్సరాల నుంచి 15 సంవత్సరాల మధ్య వయస్సు కల్గిన హెచ్ఐవి పాజిటీవ్ పిల్లలకు ఆర్ట్ సెంటరు ద్వారా మందులు ఇప్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జి.గణేష్, ఎం.వాసు పాల్గొన్నారు.


ఆదివారం 27 జులై 2008 ★ ఈనాడు విశాఖపట్నం





## పౌష్టికాహారం పంపిణీ

కశింకోట: తాళ్లపాలెం పంచాయతీలో సమిధ స్వచ్ఛంద సంస్థ సహకారంతో చైతన్య తరంగిణి ఆధ్వర్యంలో హెచ్ఐవి సోకిన పిల్లలకు పౌష్టికాహారం అందజేశారు. కందిపప్పు, వేరుసెనగ, బెల్లం, జొన్నలు, గోధుమ పిండి, బిస్కట్లు పంపిణీ చేశారు. సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు, చైతన్య తరంగిణి కార్యదర్శి జి.వి.ఎస్. శంకరరావు పాల్గొన్నారు.

విశాఖపట్నం

ప్రజాశక్తి

8 పేజీలు ఆదివారం 27-7-2008

## హెచ్ఐవి/ఎయిడ్స్ సోకిన పిల్లలకు పౌష్టికాహార పంపిణీ

(ప్రజాశక్తి విలేకరి–కశింకోట)

హెచ్ఐవి/ఎయిడ్స్ సోకిన పిల్లలకు పౌష్టికాహార పంపిణీ శనివారం జరిగింది. మండలంలోని తాళ్లపాలెం గ్రామంలోగల చైతన్య తరంగిణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పిల్లలకు సమిది సంస్థ సహకారంతో బియ్యం, కందిపప్పు, వేరుశనగ, బెల్లం, జొన్నలు, గోధుమపిండి, బిస్కెట్లు, రాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమిది కార్యదర్శి డి.వీరభద్రరావు మాట్లాడుతూ, హెచ్ఐవి/ఎయిడ్స్ సోకిన పిల్లకు విశాఖ కెజిహెచ్‌లోని ఎఆర్‌టి కేంద్రంలో వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు ఇప్పిస్తున్నామని చెప్పారు. క్లింటన్ ఫౌండేషన్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. చైతన్య తరంగిణి కార్యదర్శి గుమ్మిడి వెంకట సత్య శంకరరావు మాట్లాడుతూ, హెచ్ఐవి/ఎయిడ్స్ సోకిన ఏడుగురు పిల్లలకు సంస్థ ద్వారా ప్రతి నెలా ఈ పంపిణీ చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది గల్లా గోవింద, అప్పికొండ అప్పారావు, సమిది సంస్థ సిబ్బంది జి.గణేష్, వి.సింహాచలం నాయుడు పాల్గొన్నారు.

14 విశాఖపట్నం | ఆదివారం | జూలై | 27 | 2008 www.sakshi.com

సాక్షి స్థానికం

## హెచ్ఐవి బాలలకు 'సమిధ' సాయం

కశింకోట, న్యూస్‌లైన్: హెచ్ఐవి ఎయిడ్స్ సోకిన పిల్లలకు ఎఆర్‌టి కేంద్రం ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి ఖరీదైన మందులు ఇస్తున్నట్లు సమిధ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి డి.వీరభద్ర రావు తెలిపారు. తాళ్లపాలెం గ్రామంలో హెచ్ ఐవి సోకిన పిల్లలకు శనివారం ఆయన పౌష్టికా హారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ పిల్లలు మందులను క్రమం తప్పకుండా వాడేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం చైతన్య తరంగిణి సంస్థ ఆధ్వర్యంలో జరిగింది. చైతన్య తరంగిణి కార్యదర్శి జి.వి.ఎస్.శంకర రావు, అప్పికొండ అప్పారావు, గల్లా గోవింద, జి.గణేష్, వి.సింహాచలంనాయుడులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సంచలన వార్తా పత్రిక
లీడర్
సంపుటి: 9 సంచిక: 357 విశాఖపట్నం, జూలై 27, ఆదివారం 2008

# పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ

కశింకోట, జులై 26 (న్యూస్‌లీడర్): మండలంలో తాళ్లపాలెం గ్రామంలో సమిద స్వచ్ఛంద సంస్థ సహకారంతో చైతన్య తరంగణి ఆధ్వర్యంలో హెచ్.ఐ.వి.సోకిన పిల్లలకు పౌష్టికాహారం, కందిపప్పు, బియ్యం, వేరుశెనగ, బెల్లం, బిస్కెట్లు, రాగులు తదితర సామగ్రి శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమిద సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు మాట్లాడుతూ సంస్థ ద్వారా పొందిన సహాయంతో పిల్లల జీవన ప్రమాణాలను పెంచుకోవాలని కోరారు. హెచ్.ఐ.వి.సోకిన పిల్లలకు ఎ.ఆర్.టి.కేంద్రం (విశాఖ కేజీహెచ్) ద్వారా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. మందులు క్రమం తప్పకుండా వాడే విధంగా తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. క్లింటన్ ఫౌండేషన్ అమెరికా వారి ఆర్థిక సహాయం కింద ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య తరంగణి కార్యదర్శి జి.వి.శంకరరావు, అప్పికొండ అప్పారావు, గళ్లా గోవింద, సమిద సిబ్బంది జి.గణేష్, వి.సింహాచలం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సంచలన వార్తా పత్రిక
లీడర్
సంపుటి : 10 సంచిక : 124 విశాఖపట్నం, డిసెంబర్ 2, మంగళవారం 2008

**రోలుగుంటలో....** మండల కేంద్రమైన రోలుగుంటలో సోమవారం సమిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు అధ్వర్యంలో విద్యార్థులు,వైద్యసిబ్బంది తదితర్లు పాల్గొని ఎయిడ్స్‌రహిత సమాజ స్థాపన కోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు.

ఈనాడు

విశాఖపట్నం

మంగళవారం 2 డిసెంబరు 2008 16 పేజీలు

# ఎయిడ్స్ రహిత సమాజానికి కృషి

రోలుగుంట: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సమిధ స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో రోలుగుంటలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం నర్సీపట్నం, భీమునిపట్నం రహదారిలో విద్యార్థులు మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



రోలుగుంటలో మానవహారం చేస్తున్న దృశ్యం

ఆంధ్రజ్యోతి

2 డిసెంబర్ 2008

మంగళవారం 16 పేజీలు

విశాఖపట్నం

# ఎయిడ్స్‌పై విస్తృత ప్రచారం అవసరం



రోలుగుంటలో

రోలుగుంట గ్రామంలో సమిధ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్‌టిసి విద్యార్థులు, స్థానిక విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం



వార్త

మంగళవారం 2, డిసెంబరు 2008 | 12 పేజీలు

# ఎయిడ్స్ నిర్మూలనే ధ్యేయం

రోలుగుంట సమిధ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎయిడ్స్‌డే సందర్భంగా సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు మాట్లాడుతూ సరైన ఆరోగ్యసూత్రాలు పాటించకపోవడం వలనే హెచ్ఐవి/ఎయిడ్స్ గ్రామీణ ప్రాంతాలకు విస్తరిస్తున్నాయని ఇందుకోసం ప్రజలంతా ఎయిడ్స్ పట్ల అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఆర్‌టిసి విజ్ఞానపబ్లిక్ స్కూలు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.

సూర్య దినపత్రిక

సూర్య

విశాఖ జిల్లా

2 డిసెంబర్ 2008 | మంగళవారం | పేజీలు 12

## రోలుగుంటలో...

సమిద స్వచ్ఛంధసేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం
ఘనంగా ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ
సందర్భంగా సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు మాట్లాడుతూ
హెచ్ఐవి, ఎయిడ్స్ నేడు గ్రామీణ ప్రాంతాలకు కూడా
విస్తరించిందని, ఆరోగ్య సూత్రాలు పాటించకపోవటం వలన
ఈ వ్యాధి బారినపడి ఎక్కువగా మరణాలు సంభవిస్తున్నాయ
న్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది నాయుడు, కూ
మారి,వసంత, రాజు, విజ్ఞాన్ సిబ్బంది పాల్గొన్నారు.